# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 12 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


### సిసి కెమెరాల ఏర్పాటుతో

# నేరాల నియంత్రణ: ఎసిపి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** సిసి కెమెరాలతో నేరాల నియంత్రణతో పాటు భధ్రతను మరింత బలోపేతం చేయవచ్చని సిద్దిపేట ఏసిపి రవిందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా నేత్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ అథితిగా ఏసిపి హాజరై మాట్లాడారు సిసి కెమోరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని ఒక్క సిసి కెమోరా వంద మందితో సమానమని అన్నారు. గ్రామాల్లోని ప్రధాన రహదారులు, పాఠశాలలు, దేవాలయాలు వంటి ప్రదేశాల్లో సిసి కెమోరాలను ఏర్పాటు చేయడం వలన నేరాలను ముందుగానే గుర్తించి సిసి పుటేజ్ ద్వారా దర్యాప్తును వేగవంతం చే యడం జరుగుతుందని అన్నారు.స్థానిక నాయకుల సహకా రం అవసరమని అన్నారు. భధ్రత పరంగా గ్రామాలు సురక్షితంగా మారేందుకు సురక్షా నేత్రం కార్యక్రమం కీలకం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, ఎస్ఐ బి.సౌజన్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల హక్కుల కోసం

# జీవితాంతం పోరాడిన జ్యోతిరావు పూలే

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం నందు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానేత జ్యోతిరావు పూలే అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు కొనియాడారు. సమాజంలో ఉన్న జాతి వివక్ష, అన్యాయం మరియు అసమానతలను తొలగించేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే గారు చేసిన పోరాటం భారతదేశ సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. మహిళల విద్యకు ప్రాధాన్యం ఇచ్చి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళల సాధికారతకు పూలే గారు బాటలు వేసారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ కాలంలో సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలు, వివక్షతలపై ధైర్యంగా పోరాడి సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేసిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన నిలిచారని అన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలు, రైతులు, శ్రమజీవుల హక్కుల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే గారు చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే చెప్పారు.

విద్యే సమాజ మార్పుకు ప్రధాన ఆయుధమని నమ్మి ప్రజల్లో చైతన్యం కలిగించిన మహానుభావుడు పూలే గారని ఆయన కొనియాడారు. నేటి సమాజంలో కూడా పూలే ఆలోచనలు ఎంతో ప్రాసంగికంగా ఉన్నాయని, సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా విస్తరణ ఆయన చూపిన మార్గంలోనే సాధ్యమవుతాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మానవ హక్కుల కోసం పోరాడిన మహా యోధుడు మహత్మ జ్యోతిరావుపూలే



### సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్

**ప్రజాపక్షం/గార్ల:** మహత్మ జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థులు అయన చూపిన బాటలో నడవాలని ఆయన ఆశయ సాదనకై పోరాడాలని సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ సూచించారు. మహత్మ జ్యోతిరావుపూలే జన్మదిన వేడుకల సందర్బంగా సిపిఐ గార్ల మండల సమితి ఆద్వర్యంలో శనివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక అంబెద్కర్ స్మృతివనం వద్దగల పూలే విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్త్రీలకు పూరుషులతో సమానంగా అవకాశాలు దక్కాలని, కుల వివక్షను రూపుమాపాలని పోరాడిన మహయోదుడని అన్నారు. మొదటి సారుగా బాలికలకొరకు పాఠశాలలు స్థాపించి విద్యను ప్రోత్సహించడమే కాకుండా, వితంతువులకు పునర్వివాహలకు మద్దతు పలికి వితంతువులకు వివాహలు జిపించిన గొప్ప యోదుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి జంపాల వెంకన్న, ఏఐఎస్ఎప్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, వెంకటేష్, సక్కు, రాంబాబు భరత్ తదితరులు పాల్గోన్నారు.

# మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయం: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే 200 జయంతి వేడుకలు ఘనంగా నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, వద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికి సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. అనంతరం డిసిపి రాజమహేంద్రనాయక్ అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ మాట్లాడుతూ పూలే గొప్ప సామాజిక వైతాళికుడన్నారు. ఆయన సమాజ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని, చదువు ప్రాముఖ్యతను చాటిచెప్పిన గొప్ప నాయకుడన్నారు. ఆయన ఆశాల సాధన కోసం అందరం కష్టపడి పనిచేయాలనానరు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్ఎల్ నరసింహారావు, ఎబిసిడిఓ రవీందర్, బిసి సంక్షేమ సంఘం అద్యక్షులు సిద్దయ్య గౌడ్, పండుగ హరీష్, చిర్రా వీరస్వామి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, యాదవ సంఘం కార్యదర్శి మేకల సమమయ్య, గంటె ఉపేందర్ యాదవ్, సేవాదల్ పట్టణ అధ్యక్షులు బిర్రు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ మల్లేష్, రెడ్ క్రాస్ అధ్యక్షులు కన్నా పరశురాములు, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు రామేశ్వరాచారి, నరసింహచారి, అభినాష్ చంద, బిసి జేఏసి కో కన్వీనర్ మంగళంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**ప్రజాపక్షం/మరిపెడ:**మహానుబావుడు సామజిక సంస్కర్త,విద్యావేత్త జ్యోతిరావు పూలే 199వ వర్ధంతి వేడుకలు శనివారం మహబుబాబాద్ జిల్లా మరిపెడలో సిపిఐ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పూలే చిత్రపటనికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,మండల కార్యదర్శి బాలకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం పలువురు వక్తలు మట్లడుతూ పూలే జీవితం నేటి తరనికి అదర్శమని,ఆయన సామజిక సమనత్వం,విద్యా విస్తరణ కోసం చేసిన సేవలను గుర్తుకు చేసుకోని ప్రతి ఒక్కరు సామజిక వృద్ధి కోసం కృషి చేయలన్నారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అయన చేసిన కృషి ప్రస్తుత సమాజానికి మార్గదర్శంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,సిపిఐ నాయకులు మహేష్,సురేష్,రమేష్,తదితరులు పాల్గోన్నారు.

## తొర్రూరులో




**ప్రజాపక్షం /తొర్రూరు :** సమాజంలో అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనపై పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే అని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెదగాని సోమయ్య అన్నారు. శనివారం జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా తొర్రూరు బస్టాండ్ సెంటర్ ఆవరణలో డిపో ఎస్టీఐ రజితరెడ్డితో కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మహిళలకు చదువు నేర్పిస్తే సమాజం బాగుంటుందని ఆలోచించి సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని అన్నారు. వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్ స్టేషన్ మేనేజర్ ఎస్.మల్లికార్జున్, బస్టాండ్ కంట్రోల్ ఎం.సురేశ్‌బాబు, బీసీ వెల్ఫేర్ డిపో అధ్యక్షులు జి.శ్రీలత, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.యాకన్న, పి.సుధీర్, కొండబత్తుల శ్రీను, ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్.స్వప్న, జె.మాధవి, ఎస్.రాజేశ్వరి, కె.రాధిక, పి.కొమురవెల్లితో పాటు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**జ్యోతిరావు పూలే 199 వ జయంతి పురస్కరించుకొని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు, వారి విద్య కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతీరావు పూలే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట స్వామి, శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి, విజయ్ మోహన్ రాజు, ఖదీర్ పాషా, చార్లెస్, వెంకట్ రెడ్డి, జయసుధ, అమూల్య, నవనీత, రాధిక ప్రియదర్శిని, రేణుక దేవి, ప్రశాంతిదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మహనీయుల ఉత్సవ కమిటీ భీమదేవరపల్లి మండల చైర్మన్ కొలుగూరి రాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మి రెడ్డి, భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ బ్యాగల డి.సారయ్య హాజరై మాట్లాడుతూ అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడన్నారు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చన్నారు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడని, అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, డాక్టర్ ఎదురుల పురం తిరుపతి, ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, మాదిగ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, మాడుగుల అశోక్ మాజీ సర్పంచ్ గోనెల సంపత్ ముదిరాజ్, ఊస కోయిల ప్రకాష్, సుంచు రాంబాబు, దొంతర బోయిన రవి, ముదిరాజ్ సుంచు ఐలయ్య ముదిరాజ్, కాంతా రావు, కాంగ్రెస్ నాయకులు మాడుగుల కొమురయ్య ,అంబాల చక్రపాణి, బొల్లంపల్లి సంపత్ కనుక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు జిల్లాల కలయికే మహానగర అభివృద్ధికి దోహదం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** రెండు జిల్లాల కలయికే మహా నగర అభివృద్ధికి దోహదం అని రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు తెలిపారు. ప్రజాపక్షం ప్రతినిధి రెండు జిల్లాల కలయికపై వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరంగా, జిల్లాగా ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లాను, జిల్లాల పునర్విభజన సమయంలో ఆరు ముక్కలు చేయడమే కాక గ్రేటర్ వరంగల్ మహా నగరాన్ని రెండు భాగాలుగా నిలువునా చీల్చి సగభాగం హనుమకొండ జిల్లాలో సగభాగం వరంగల్ జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ రెండు జిల్లాలు తెలంగాణలో అతి చిన్న జిల్లాలుగా నిలిచిపోయాయని, కనీసం నూతనంగా ఏర్పాటైన సిద్దిపేట జిల్లా కంటే కూడా వరంగల్, హానుమకొండ జిల్లాలు చిన్నవిగా నిలిచాయి. వరంగల్, హనుమకొండ జిల్లాలలో రెండు రెవెన్యూ డివిజన్ లు మాత్రమే ఉంటే నూతనంగా ఏర్పడిన సిద్దిపేట జిల్లాలో మూడు డివిజన్లతో పెద్ద జిల్లాగా అవతరించిందని, దీనితో తెలంగాణలో అతిపెద్ద జిల్లాగా, అతిపెద్ద నగరంగా ఉన్న స్థానాన్ని వరంగల్ కోల్పోయిందని అన్నారు.ఎందుకంటే మన రెండు జిల్లాలు చిన్న జిల్లాల జాబితాలో చేరాయన్నారు. ్తవానికి వరంగల్ జిల్లా పేరు మీద ఉన్న వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరంగల్ ప్రాంతంలోనే ఉంటే బాగుంటుందని,కావున ప్రజలందరూ ఈ విషయాన్ని అవగాహన చేసుకుని పౌర సమాజం స్పందించినట్లయితే ప్రభుత్వం తప్పనిసరిగా ఈ రెండు జిల్లాలను కలిపి ఒకే జిల్లాగా చేసే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలను ఒక్కొక్క దానిని సవరించుకుంటూ వస్తున్న ప్రస్తుత ప్రభుత్వం హానుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి ఒకే జిల్లాగా మార్చటంతో గ్రేటర్ వరంగల్ కు, తెలంగాణకు సరైన దిశా నిర్దేశం చేసినట్లుగా ఈ ప్రభుత్వానికి పేరు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే త్యాగాలు మరువలేనవి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన మహనీయులు, సామాజిక ఉద్యమ కారులు, మార్గదర్శి మహాత్మజ్యోతి రావు పూలే అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో మహాత్మజ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా పాత బస్టాండ్‌లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మహాత్మ జ్యోతి రావు పూలే అడుగు జాడల్లో నేటి యువత నడుచుకోవాలని పిలుపునిచ్చారు. మాహాత్మ జ్యోతిరావు పూలే త్యాగాల ఫలితంగానే కులం,మతం లింగభేదాలు లేకుండ జీవిస్తున్నట్లు తెలిపారు. జీవితం లోఎగదాలంటే అది చదువుతోనే సాధ్యమవుతుందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను కొనిడయాడారు.

ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు నవీన్‌గౌడ్, శ్రీహరి, ఏల్లారెడ్డి, కోలరమేశ్. నాగరాజు. మహేశ్ కాముని నగేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప సంస్కర్త పూలే



**ప్రజాపక్షం/హనుమకొండ :** సమాజోద్ధరణకు, మానవతావాదం కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం డైరెక్టర్లు వి. మోహన్ రావు, వి.తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్, సి. ప్రభాకర్ లు పూలతో నివాళులు అర్పించారు. సామాజిక విప్లవ కారుడు జ్యోతిరావు పూలే బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్, సి. ప్రభాకర్ , సివిఓ బోనాల కిషన్ ,సి.ఈ లు కె . తిరుమల్ రావు, రాజు చౌహాన్ , అన్నపూర్ణ, సీజీఎం రవీంద్రనాథ్, కంపెనీ సెక్రటరీ కె. వెంకటేశం, జీఎంలు శ్రీకాంత్ , హేమంత్ కుమార్ , కళాధర్ రెడ్డి, నీలరపు రాజేందర్, వెంకట కృష్ణ , తదితర ఉద్యోగులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

# తిమ్మాపూర్‌లో చైన్ స్నాచింగ్

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పోలం పనులు ముగించుకోని ఇంటికి వస్తున్న ఓ మహిళ మెడలో నుండి బంగారు గొలుసు తెంపుకొని పరారైన సంఘటన జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం తిమాపూర్మ్ గ్రామానికి చెందిన కొంతం రామవ్వ(60)అనే మహిళ మెడలో నుండి రెండు తులాల నల్లపూసల బంగారు తాడును ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి తెంపుకొని మునిగడప వైపు వెల్లినట్లు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ, సిఐ సంఘటన స్థలానికి చేరుకోని నిందితుల కోసం సిసి పుటేజీల అధారంగా గాలిస్తున్నారు.

# ఘనంగా మహత్మా జ్యోతి రావు ఫూలే జయంతి వేడుకలు..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మహత్మా జ్యోతి రావు ఫూలే 199వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా సావిత్రి భాయి జ్యోతి రావు ఫూలే విగ్రహలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ పేద బడుగు బలమీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులని వారు చేసిన సేవాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్,ఎస్ఐ బి.సౌజన్య,ఉప సర్పంచ్ దూమాల మహేష్,అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షులు దీటి బాల్‌నర్సు,ఎమ్మార్పీస్ మండలాధ్యక్షులు వడ్లూరి పర్శరాములు,సీనియర్ నాయకులు చింతకింది పర్శరాములు,ఆలయ చైర్మెన్ జెల్ల ప్రభాకర్,డిఎస్పీ మండలాధ్యక్షులు లింగాల సురేష్,బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు,డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి రూపేష్,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో

**ప్రజాపక్షం/రామాయంపేట:**భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య అన్నారు. శనివారం జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పట్టణంలోని పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సాదారణ కుటుంబలో జన్మించిన పూలే ఎన్నో అవమానాలను భరించి కుల వివక్ష, అన్యాయాలను నిర్మూలించాలనే సంకల్పంతో సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టి అనగారిన వర్గాలను చదువుతో పాటు గౌరవ ప్రదమైన స్థానం కల్పించడం కోసం పోరాడిన నాయకుడని కొనియాడారు. నేటి తరానికి ఆయన జీవితం ఒక మార్గదర్శకంగా మారిందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గుగ్లోతు రవినాయక్, బైరం స్వప్న, పుట్టి సందీప్, గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, డాకి శ్యామల, నాయకులు సరాపు యాదగిరి, దేమె యాదగిరి, డాకి స్వామి, చింతల శేఖర్, మెట్టు గంగారాం, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, చింతల స్వామి, పిట్ల ప్రకాష్, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, అబ్రమైన గంగారాం, పచ్చంటి రాము, దుబాషి సంజీవ్, పాతూరి రాజు, మల్యాల కిషన్, చిలుక విరాట్, చింతల శేఖర్, యాదగిరి, పాత నరేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## నిజాంపేట్‌లో



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా కొత్త బస్టాండ్ అవరణలో శనివారం రోజున మహాత్మా జ్యోతిరావు పూలే మౌరం రామచంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే తన జీవితాంతం పేద బడుగు బలహీన వర్గాల కొరకు పాటుపడుతూ ప్రతి ఒక్కరికి విద్య కావాలని అందులో మహిళలకు విద్య ఎంతో అవసరమని సొంతగా పాఠశాలలు ఏర్పాటు చేసి సావిత్రిబాయి పూలే ను భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పరిచయం చేసిన ఘనత జ్యోతిబాపూలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్, ఉప సర్పంచ్ గిరిగంటి బాబు, బీసీ సంఘం నాయకులు సంఘ స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్, మండల అధ్యక్షులు జనగామ స్వామి, బండారి ఎల్లం, టంకరి ప్రశాంత్, పంపరి నగేష్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు

## సామాజిక సంస్కరణలకు తొలి పొద్దు "జ్యోతిరావు పూలే"

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని నమ్మి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం, స్త్రీలకు విద్య అవసరమని 18వ శతాబ్దం లోనే గ్రహించి దాని కోసం తన కుటుంబంతో సహా కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు, సామాజిక సంస్కరణలకు తొలి పొద్దు, అన్నీ వర్గాలకు ఆదర్శ ప్రాయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ధూళిమిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తుపాలపురం రాజు, ఎంఆర్‌పిఎస్ నాయకులు సుందరగిరి భాస్కర్, ధూళిమిట్ట నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొండూరి రాజ్‌కుమార్‌లు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శని వారం సావిత్రి బాయిపూలే గ్రంథాలయం ప్రాంగ ణంలో ధూళిమిట్ట గ్రామ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్య్రం కోసం పోరాడు తూనే సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు జ్యోతిరావు పూలే అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేణుక నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ ధూళిమిట్ట మండల బిసి సెల్ అధ్యక్షులు భామండ్లపల్లి కృష్ణ, వివిధ కుల సంఘాలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఏకనాయకత్వంలోనే పని చేయాలి

ప్రజాపక్షం/వేలేరు : బిఆర్ఎస్ పార్టీ ఒక కుటుంబంలాంటిదని మనమందరం ఏకనాయకత్వంలోనే పనులు చేయాలని మాజీఉపముఖ్యమంత్రి డా.టి రాజయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు,శనివారం వేలేరు మండలకేంద్రంలోని రెడ్డి సంక్షేమభవన్ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు,కాంగ్రేస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలపక్షాన నిలబడి వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని అన్నారు,బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని మనమందరం బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ అధినాయకత్వంలో గ్రామాలవారిగా బూత్‌లేవల్ ఏజెంట్ల నియామకాలు చేపట్టి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేవిధంగా కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు,అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్‌లు,వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మండల ఇంచార్జులు,కన్వీనర్లు,కోఆర్డినేటర్లు,సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డుసభ్యులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?

ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండల కేంద్రంలోని మెద్దులగూడెం 163 జాతీయ రహదారి నుండి పసర చౌరస్తాలో ఇటీవల కూల్చివేసిన గృహం కి సంబందించిన పై కప్పు రేకులు మట్టి కుప్పలు రోడ్డు పై చిందర వందరగా పడిపోయి వుండతంతో ప్రయాణికులకు ద్విచక్రవాహన దారులకు ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి వీటిని తొలిగించగలరని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆఫీసర్స్ క్లబ్లో ప్రతిష్టాత్మకంగా డబ్ల్యుడీటీఏ–2026 ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత జీవనశైలిలో శారీరక వ్యాయామం ఎంతో అవసరమని, క్రీడలు యువతను సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు ప్రభుత్వ తరఫున పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు క్రీడలను తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 90 జట్లు పాల్గొనడం టెన్నిస్ క్రీడపై పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని తెలిపారు.ఈ టోర్నమెంట్ ప్రాంతీయ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి వేదికగా నిలుస్తుందని, మన ప్రాంతంలో క్రీడా సంస్కృతిని మరింతగా పెంపొందించడంలో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యుడీటీఏ అధ్యక్షులు గంధ్ర సత్యనారాయణ రెడ్డి,రవీందర్ రెడ్డి,మురుగన్, కన్నా రెడ్డి, టి. బాబు రెడ్డి, కమల్, డా. జయసింహ రెడ్డి, రవీంద్రనాథ్, ప్రభాకర్ రావు, వి.ఎస్. రెడ్డి, జి. రవీందర్, దుర్గా ప్రసాద్, శరత్, డాక్టర్ ప్రవీణ్ (డెంటల్), తెలుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలి



ప్రజాపక్షం/సిద్దిపేట: మహాత్మా జ్యోతి రావు పూలే జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకోని వారి ఆశయాలకు కృషి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు.శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే 200వ జయంతి ఉత్సవాలను సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హజరై పాల్గొని మాట్లాడారు ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంలు తెలిపారు.ఆయన 200 సంవత్సరాల క్రితం జీవిత ప్రయాణం,సాధించిన విజయాలు,ఒడిదొడుకులు గురించి నేటి యువత తెలుసుకోవాలని సూచించారు.నేడు మనం కులం,జాతి,మతం,లింగ భేదాలు లేకుండా జీవిస్తున్నామంటే మహాత్మా జ్యోతిరావు పూలే లాంటి వారు చేసిన త్యాగాల ఫలితంగానే అని తెలుసుకోవాలని అన్నారు.జీవితంలో ఎదగాలంటే అది చదువు తోనే సాధ్యపుతుందని అన్నారు.నేటి యువత సావిత్రి భాయి పూలే దంపతులను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ కడవెర్గు మంజుల రాజనర్సు,డీఆర్వో నాగరాజమ్మ,బీసీ వెల్ఫేర్ అధికారి సయ్యాద్ రఫీ,నాయకులు పయ్యావుల రాములు,పోచబోయిన శ్రీహరి యాదవ్,మామిండ్ల ఐలయ్య,మురళి కృష్ణ,నవీన్ గౌడ్,ప్రశాంత్,వర్కరాములు,కోటగిరి ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## 150 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు



ప్రజాపక్షం/వర్ధన్నపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన 150 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. చిన్నారులకు అత్యధిక పోషక విలువలు కలిగిన బాలామృతం అందిస్తున్నట్లు చెప్పారు. మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిడబ్లుఓ, సిడిపిఓ, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు లేకున్నా అంతా తానే చూస్తున్న సర్పంచ్

ప్రజాపక్షం/నడికూడ: తల్లిదండ్రులు...పిల్లలు పుట్టిన ప్పటి నుండి అల్లారు ముద్దుగా చూసుకుంటూ,వారి పిల్లలను ప్రయోజకురాలను చేస్తారు. తల్లిదండ్రులకు పిల్లలు లేకున్నా పిల్లలు ఉన్న సరిగా చూసుకోకుండా బుక్కెడు బువ్వ పెట్టని పరిస్థితిలో పలు కుటుంబాల్లో జరుగుతున్న పరిస్థితులను చూస్తున్నాం. ఎవరికైనా మనకు తోచిన సాయం చేయాలి..ఈ కోవకు చెందిన వారే వృద్ధులకు నేనున్నా..అంటూ వృద్ధులకు అండగా నిలుస్తూ,ఆ వృద్ధులకు ప్రతిరోజు బువ్వ పెడుతూ వారి ఆకలి తీర్చుతున్నా..హానుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్. చర్లపల్లి గ్రామ వృద్ధులకు ప్రతిరోజు బువ్వను అందజేస్తూ వారి ఆకలిని తీర్చుతున్నారు సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్. ఒకవైపు గ్రామ అభివృద్ధికి కృషి మరోవైపు గ్రామంలోని వృద్ధులకు బుక్కెడు బువ్వ అందజేస్తూ,గ్రామాలకు ఆదర్శంగా సర్పంచ్ నిలుస్తున్నారని గ్రామ,మండల ప్రజలు అభినందనలు తెలుపుతూ చర్చించుకుంటున్నారు.పక్క వారికి సాయం చేయాలనే ఆలోచన కొంతమందికి మాత్రమే ఉంటుంది. ఈ కోవాకు చెందిన వారే ఈ గ్రామ సర్పంచ్ అని చెప్పవచ్చును.అమ్మా.. బుక్కెడు బువ్వ అంటే ఒకరోజు మహ అంటే రెండు రోజులు బువ్వ పెడతారు కానీ ఈ గ్రామ సర్పంచ్ అలా కాదు ప్రతిరోజు బువ్వ,కూర వండి ఆ వృద్దుల ఇంటికి వెళ్లి బువ్వ పెట్టడం చేస్తున్నారు.ప్రతిరోజు బువ్వ,కూర వడ్డించడం పట్ల వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తూ,సర్పంచ్ కుటుంబాన్ని ఆశీర్వదించారు.ఒకపక్క గ్రామాభివృద్ధిని చేయడం, మరోపక్క గ్రామంలోని వృద్ధులకు అన్ని తామే అన్నట్లుగా వృద్ధులకు బువ్వ పెడుతూ మానవత్వాన్ని చూపుతున్న సర్పంచ్ దంపతులను పలువురు అభినందించారు.

## మాజీసర్పంచ్‌గా మహిళా భవనం కూల్చివేతకు యత్నం

ప్రజాపక్షం/వేలేరు : 11,08,2004 రోజున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంపి లాడ్స్ నిధుల నుండి రూ.2 రూపాయలు మంజూరు కాగా కమ్మరిపేట గ్రామసర్పంచ్‌గా చిలుపూరి రాజమల్లయ్య అధికారంలో ఉండి గ్రామంలో మహిళాభవన నిర్మాణంను నాడు మంత్రి గుండె విజయరామారావు,జడ్‌పి చైర్మన్ ఎడబోయిన బస్వారెడ్డి, ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, వరంగల్ కలెక్టర్ శివశంకర్, ఎంపిపి బుచ్చయ్య,జడ్‌పిటిసి కోటగిరి సాంబలక్ష్మి,ఎంపిటిసి చిలుపూరు లక్ష్మీ పతి తదితరుల సారధ్యంలో మహిళా భవనం ప్రారంబించి,నేడు మాజీసర్పంచ్‌గా చిలుపూరి రాజమల్లయ్య 11,04,2026 శనివారం రోజున కూల్చి వేతకు పూనుకొని కిటికీలు,తలుపులు, దర్వాజలను ధ్వంసం చేసి ఈస్థలం నాదేనని మహిళా భవనంలో మహిళలు సమావేశాలు నిర్వహించరాదని ఆవేశ పూరితంగా వ్యవహరించగా గ్రామమహిళా సంఘాలు, గ్రామస్తులు నాడు సర్పంచ్ హోదాలో మహిళా భవనం ప్రారంభోత్సవం చేసి నేడు ఈ విధంగా కూల్చివేతకు ప్రయత్నించడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు రాజమల్లయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బార్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి

ప్రజాపక్షం/వరంగల్ లీగల్ : హనుమకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి 199 వ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చొల్లేటి రామకృష్ణ జ్యోతిరావ్ పూలే జీవిత విశేషాలు, వారి సామాజిక సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేందర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ పర్యటన విజయవంతం అందరికీ కృతజ్ఞతలు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: టీపీసీసీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి ములుగు జిల్లా పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ పర్యటనలో భాగంగా పార్టీ నాయకులు అభిమానులు మీడియా ప్రతినిధులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిలిపారని ఆయన పేర్కొన్నారు పార్టీ పట్ల నిబద్ధతతో ఐక్యతలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు.

## ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

ప్రజాపక్షం/ములుగు: శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయిలలో 200 సంవత్సరాల జయంతి ఉత్సవాలను నిర్వహించింది. ఇందులో భాగంగా 11 ఏప్రిల్ 2026 శనివారం ఉదయం 10.30 గంటలకు ములుగు జిల్లా సంక్షేమ భవనంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి గౌడ్, రవి, పి శ్యాం, సాగర్, ఎం సంపత్, సతీష్, శ్రీకాంత్ గౌడ్, బిసి కార్యాలయ సిబ్బంది, సరిత, మానస, రేణుక, సాదలు, కుమారస్వామి, ఈ ప్రతాప్, జి గోపాల్ చారి, రత్నాకర్, నాలుగవ తరగతుల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

ప్రజాపక్షం/వర్ధన్నపేట : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట మండలానికి కి సంబంధించిన 38 మంది లబ్దిదారులకు 38,00,000 రూపాయలు (38 లక్షల 4 వేల 408 రూపాయలు) విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 58 మందికి రూ.14, 11,000 (14 లక్షల 11 వేల రూపాయలు) విలువైన చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.లంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## బైక్ దొంగను అరెస్టు చేసిన పోలీసులు

**ప్రజాపక్షం/టేకుమట:** టేలీసులు మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన నల్లబెల్లి రవిందర్ ఇంటి ముందు పార్క్ చేసిఉన్న హీరో హోండా గ్లామర్ బైక్ తాళం అదే బైక్ ముందు ట్యాంక్ కవర్లో ఉండడం చూసి బైక్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కృష్ణా జిల్లా చందుర్లపాడు గ్రామానికి చెందిన గుడిదే గోపి అలియాస్ తేజ (40) దొంగతనం చేశాడు. సిఐ మల్లేష్ పర్యవేక్షణలో ఎస్ఐ జి అమూల్య సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీలలో శివారు పోచమ్మ గుడివద్ద అనుమానాస్పదంగా గుర్తించి గుడిదే గోపి అలియాస్ తేజను అదుపులోకి తీసుకోని బైక్ను స్వాధీనం చేసుకొని సీజ్చేసి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోని రిమాండ్కు తరలించినట్లు సిఐ మల్లేష్,ఎస్ఐ జి అమూల్య తెలిపారు. పోలిస్ సిబ్బంది మహేందర్,సతీష్,వెంకటేష్ లు ఉన్నారు.

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ అధ్యక్షతన,ముఖ్య అతిథి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జ్యోతిబా పూలే సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,పంచాయితీ కార్యదర్శి కల్పన,వార్డు సభ్యులు నల్లబూగ సమ్మయ్య,అస్రార్ ఖురేషి,మహ్మద్ బిన్ అలి,ఎండి నయూమొద్దీన్,గడ్డం స్వామి,మాజీ ఎంపిటిసి,కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట సుదాకర్,మీమాజీ ఎంపిపి రాణీ బాయి,మాజీ జడ్పిటిసి,వ్యవసాయ సహకార చైర్మెన్ చల్లా తిరుపతి రెడ్డి,కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్షాద్,కాంగ్రేస్పార్టీ సీనియర్ నాయకుడు వామన్ రావు,ప్రజలు,గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతా

### సర్పంచ్ కావటి రజిత- రవీందర్

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో భారత దేశ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి భా పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి భా పూలే సావిత్రి భాయి పూలే దంపతులు ఈ దేశానికి ఎంతో సేవ చేశారని, మహిళలకి విద్యా వారి ద్వారానే సాధ్యం అయింది అని వారి ఆలోచనలు తీసుకుని చెల్పూర్ గ్రామాన్ని ఆదర్శం గా తీర్చిదిద్దుతాను అని సర్పంచ్ కావటి రజిత రవీందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చెల్పూర్ కార్యదర్శి ముక్కెర హేమంత్, ఉప సర్పంచ్ పొనగంటి మలహాల్ రావు, గండ్రోత్ రవీందర్, రూపిరెడ్డి రాజిరెడ్డి, ఎండి రజియా, మాజీ సర్పంచ్ జకినపెళ్ళి బిక్షపతి, దారకొండ శంకర్, పొనగంటి సతీష్, దారకొండ నాగరాజ్, పెరుక మనోహర్, ఓనపాకల రాజేంద్ర దుంప నర్సయ్య, వేణు గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు ఈనెల 14వ తేదీన నిర్వహించే భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పరిసరాలను పరిశీలించారు.

## హనుమాన్ దేవాలయం నిర్మాణంలో అడ్డుపడుతున్నరు

### బిఎంఎస్ నాయకుడు వైఖరి నిరసిస్తూ ధర్నా చేపట్టిన కాలనీ వాసులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :కారల్ మార్క్స్ కాలనీ ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణంలో అడ్డుపడుతున్న బిఎంఎస్ నాయకుడు అప్పాని శ్రీనివాస్ వైఖరిని నిరసిస్తూ కాలనీ వాసులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా కాలనీ కి సమాంతరంగా టెంపుల్ అభివృద్ధి జరిగింది అని భక్తుల తాకిడి పెరగడం తో ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని పోవడం తో టెంపుల్ పునర్నిర్మాణం కోసం 50 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పనులు నిర్మాణం చేపడుతున్న క్రమంలో బిఎంఎస్ నాయకుడు అప్పాని శ్రీనివాస్ ప్రతిసారి అడ్డు తగిలి సింగరేణి స్థలం గుడికి ఎలా కేటాయిస్తారని సింగరేణి జిఎంకు లెటర్ ల ద్వారా నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారన్నారు. తన ఆఫీసు కోసం అంబేద్కర్ సెంటర్లో ఎకరం భూమిని తీసుకోవచ్చు కానీ పేద ప్రజల కోసం ఒక గుడి కట్టుకుందాం అంటే కట్టుకోనీయకుండా అడ్డుపడటం శోచనీయమన్నారు. సింగరేణి స్థలంలో అక్రమంగా తన క్వార్టర్ వెనుక గోడను అనుకొని గేటు నిర్మించుకొని రహదారి ఏర్పాటు చేసుకొని గుడి కడితే తన రహదారికి ఎక్కడ అడ్డు వస్తుందో అని నెపంతో నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారన్నారు. బిజెపి నాయకునిగా ఉండి గుడులను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని కాలనీవాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు క్యాతరాజు సతీష్, కరాటే శ్రీనివాస్ అశోక్ రాకేష్, ముఖేష్ అభిలాష్ రాజు, పరమేశ్వరి బోడ పద్మ, శారద, తో పాటు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి ఎన్నిక



**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రం లోని తుడుందెబ్బ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు జిల్లాస్థాయి అన్ని ఆదివాసి సంఘాల ప్రతినిధులతో ఈసం యాదయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు చందా లింగయ్య దొర మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కట్టడం ద్వారా భద్రాచలం నుండి ఏటూరు నాగారం వరకు ముంపు జరిగే ప్రమాదం ఉంది. దీనిని వల్ల ఆదివాసి ప్రాంతాలు నీటి ముంపుకు గురయ్య ప్రమాదం ఉన్నది. దీనిని ప్రభుత్వాలతో మాట్లాడి మన రక్షణ కొరకు పాటుపడాలని కోరారు. భారతదేశవ్యాప్తంగా జనగణన జరుగుతా ఉంది. వివిధ రాష్ట్రాల ఆదివాసీలు తమకు ప్రత్యేక కాలం రిలీజియన్ గుర్తించాలని ఉద్యమాలు చేస్తున్నారు. ఆదివాసీలకు ప్రత్యేకమైన మత ఆచారాలు సంస్కృతి సాంప్రదాయాలు హిందూ సంస్కృతికి భిన్నంగా ఉంటాయి. అనంతరం నూతన భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి ఈసం యాదయ్య, జిల్లా కన్వీనర్ చందా మహేష్, కోకన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ పోడెం బాబు, పొడుగు శ్రీనాథ్, పాయం సత్యనారాయణ, కబ్బాక శ్రావణ్ కుమార్, పొదేం కృష్ణ, ప్రసాద్, గొప్ప వీరయ్య, వట్టం జనార్ధన్, పొడెం శోభన్, తాటి నీలాద్రి, తాటి నాగ రాజు, గొప్ప చంద్రకాంత్, అన్నెబోయిన సమ్మయ్య, తాటి సునీల్, జబ్బ నరేష్, వాగబోయిన లావణ్య, పడిగ సంధ్య పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**ప్రజాపక్షం/మంగపేట** :తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి ఆధ్వర్యంలో దళిత, బడుగు, బలహీన వర్గాల విద్యా ప్రధాత జ్యోతిరావు పూలె 199 వ జయంతి కార్యక్రమాన్ని మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అంబేద్కర్ సంఘం మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోట్లాది మంది సామాన్యుల జీవితాల్లో ఆత్మగౌరవ దీపాన్ని వెలిగించిన అసలైన చరిత్రకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆలోచనలు తర్వాత కాలంలో డా బిఆర్ అంబేద్కర్ కు స్ఫూర్తి ని నింపాయని, అంబేద్కర్ తన గురువుగా పూలే ను స్వీకరించారని, నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ కు విద్యా హక్కుకు పునాది వేసిన జ్యోతిరావు పూలే మహనీయుని ప్రస్థానం అద్వితీయం. సమాజ మార్పుకు విద్యే మూలమణి నమ్మిన పూలే బాలికల కోసం పాఠశాల ను స్థాపించి తన భార్య సావిత్రి బాయి పూలే ను విద్యా వంతురాలిని చేసి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలుగా చేసిన ఘనత జ్యోతిరావు పూలేది. మతం పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టెందుకు సత్యశోదక్ సమాజం స్థాపించి ప్రాధ్యాన్మాయ సాంస్కృతి కీ మార్గం చూపెట్టాడు అని జ్యోతిరావు పూలే, మార్గన్ని ఆశయాలను కొనసాగించాలని పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య, గుళ్లగట్టు విజయరావు, ఎల్పి రవి, దాసరి ఎల్లయ్య, గాజర్ల రాజు, దాసరి బుజ్జి, యెంపెల్లి మల్లేష్, లక్ష్మణ్, ధర్మారపు సాయిలు యామిని పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులతో చర్చలు జరపాలి



**ప్రజాపక్షం/గణపురం:**గత 3 రోజులుగా జయశంకర్ జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ జెన్కో కేటిపి ప్రధాన గేటు వద్ద సమ్మె చేస్తున్న జెన్కో ఆర్టిజన్, ట్రాన్స్కో కార్మికుల సమ్మెకు శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 40 డిగ్రీల ఎండలో సమ్మె చేస్తున్నటువంటి కార్మికుల పట్ల ప్రభుత్వం మరియు యజమాన్యం మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్, సెగ్గం సిద్దు, మాడ హరీష్ రెడ్డి, చిరంజీవి, యుగేంద్రచారీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా అజయ్

**ప్రజాపక్షం/టేకుమట:** మండల కేంద్రంలో ఉపసర్పంచ్ల సమావేశం మండల ఇంచార్జీ యండి ఖాదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉపసర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొట్ల కార్తిక్ హజరై మండల కమీటిని ఎకగ్రీవంగా ఎనుకున్నారు.ఉపసర్పంచ్ల మండల అధ్యక్షుడిగా మండలంలోని రాఘవాపూర్ గ్రామ ఉపసర్పంచ్ ఈరవేణి అజయ్,గౌరవ అధ్యక్షులుగా యండి అఫ్జల్,వర్కింగ్ ప్రెసిడెంట్ అరకొండ క్రాంతి,ఉపాధ్యక్షులుగా గురీజాల మలహర్రావు,ప్రధానకార్యదర్శిగా శాస్త్రాల సమ్మయ్య,కోశాధికారి ఎలవేని రజిత,కార్యదర్శి అబ్బెంగుల రాజయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ల జిల్లా అధ్యక్షుడు గట్టు ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్లతో పాటు ఉపసర్పంచ్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఉపసర్పంచ్లకు ప్రత్యేక విధులను అప్పచెప్పలని ప్రభుత్వన్ని కోరారు.ఈ కార్యక్రమంలో చిట్యాల ఉపసర్పంచ్ల మండల అధ్యక్షుడు ముద్దన నాగరాజు,పిండి ప్రభాకర్,ఉపసర్పంచ్లు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి సుదాకర్కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద్రంలోని తనస్వగృహంలో కాంగ్రేస్పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గా నియమితులైన మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్ను జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శుభాకాంఓలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్,మాజీ జడ్పిటిసి,ప్రాథమిక వ్యవసాయ సహాకార చైర్మెన్ చల్లా తిరుపతి రెడ్డి,ఎన్కపల్లి సర్పంచ్ లక్ష్యణ్,కుదురుపల్లి మాజీ సర్పంచ్ సమ్మయ్య,మాజీ జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్,నాయకుడు బుర్రి శివరాజ్ పాల్గొన్నారు.

## అనుగారినవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జోయతిబా పూలే

**ప్రజాపక్షం/కాటారం:**మహాత్మా జ్యోతిబా పూలే అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యోఉడు జనగామ కరుణాకర్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మహాత్మాజ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘణంగా న్విమించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ పూలే ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమనిఆయన చూపిన సమానత్వం,విద్య,సామాజిక న్యాయం మార్గంలో సాగాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవలి,ఉపసర్పంచ్ బానయ్య,కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య, నాయకులు ఆంగోత సుగుణ,కుంబం స్వప్న,రమేష్ రెడ్డి,కాడారి విక్రం,నేతకాని ఫౌండేషన్ అధ్యక్షుడు కుమ్మరి అశోక్,ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గణపురం:**ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఓ పిడి బాలకృష్ణ తెలిపారు. శనివారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో జరుగుతున్న ట్రెంచ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం 6 గంటల వరకు పనుల వద్దకు వెళ్లి మొదటి ఫోటో దిగి పనులు చేశాక రెండో ఫోటో 10 గంటలకు దిగిన ఇంటికి రావాలన్నారు. ప్రతి కూలికి 307 రూపాయలకు కూలి పడుతుందన్నారు. సకాలంలో పనుల వద్దకు వెళ్లి రావాలన్నారు. ఏప్రిల్ నుండి కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరై పనులు చేయాలన్నారు. ప్రస్తుతం కొత్త చట్టంలో కొత్త పనులు మంజూరు కాలేదని పాత పనులనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజు, టిఏ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, పంచాయతీ కార్యదర్శి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన సీనియర్ న్యాయవాది



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: హనుమకొండలోని వరంగల్ జిల్లా కోర్టు నందు శుక్రవారం అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో వరంగల్ నగరంలోని శ్రీ గోవిందరాజుల గుట్ట ప్రాంతానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది చేకిలం ఉపేందర్, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలుపొందారు. ఈ సందర్భంగా గోవిందరాజుల(గుట్ట) దేవస్థాన ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసాస్వామి, ఓడపెల్లి శ్యామ్ కృష్ణ, సీనియర్ న్యాయవాది ఎర్రంశెట్టి రాఘవరావుల ఆధ్వర్యంలో శనివారం న్యాయవాది ఉపేందర్ నివాసంలో శ్రీ గోవిందరాజ స్వామి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందించి భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామి, జగన్నాథం రాము స్వామి, స్థానికులు బండ శ్రీనివాస్, చెన్నూరి నటరాజ్, హరిదాస్యం సురేష్, కిరణ్ కుమార్, ప్రముఖ న్యాయవాదులు ఓడపెల్లి శ్రీనివాసులు, జన్ను రాబర్ట్, స్థానికులు, పాల్గొన్నారు.

## నేటి నుండి రైతులు మక్కలు మార్కెట్‌కు తీసుకురావొద్దు

ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో అధికంగా మక్కల నిల్వలు ఉన్నందున నేటి నుండి మార్కెట్ మక్కలను తీసుకురావద్దని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నర్సంపేట మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాల్సిన మక్కలకు 50వేల బస్తాలు మాత్రమే నిల్వ ఉన్నందున, మార్కెట్‌యార్డులోనే అధికంగా మక్కలు ఆరబోసి ఉన్నాయని, స్థలం సరిపడా లేనందున, వాతావరణ పరిస్థితులు అనుకూలంగాల లేనందున తదితర కారణ దృష్ట్యా రైతులు మక్కలు అమ్మకం చేసేందుకు రైతులు మార్కెట్ యార్డుకు తీసుకురావొద్దని, తీసుకొచ్చి ఇబ్బందులకు గురికావొద్దని కోరారు.

## మహేశ్వరి మృతికి కారకులు ఎవరైనా కఠినంగా శిక్షించాలి

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని ఏకేతండా గ్రామానికి చెందిన గుగులోతు పూల్యా రజిత దంపతుల కుమార్తె మహేశ్వరి(చిట్టి) ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందగా శనివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య గిరిజన సర్పంచ్‌లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మహేశ్వరి మృతికి కారణమైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హిరానీ కిషన్ నాయక్, గోపాల్ నాయక్, బన్నా నాయక్, మోహన్ లాల్, రఘు నాయక్, స్వప్న విజయ్ నాయ్, దేవేందర్ రెడ్డి నాయక్, రమేష్, సంతోష్ నాయక్, లాలమ్మ, సోమ నాయక్, బికోజి నాయక్, బంజారా నాయకులు కమలేసింగ్, ముణావత్ రవి, గుగులోతు యాకూబ్, బాధ్యనాయక్, గుగులోత్ కిషన్, గుగులోతు వీరన్న, భూక్య యాకుబ్, జాటోత్ రవి, పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో షీటీం పోలీస్ అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నర్సంపేట : గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోషల్ మీడియాపై బాలిక విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట షీ టీం ఎస్సై స్వాతి, వారి బృందం పాల్గొని అవగాహన కల్పించారు. ఈసందర్భంగా షీటీం ఎస్సై స్వాతి మాట్లాడుతూ నేటి కాలంలో మొబైల్ వినియోగం అధికం అవ్వడంతో యువత తప్పుదారి పట్టి వారి తల్లిదండ్రులకు తీరని మానసిక ఆవేదనను కలిగిస్తూ వారు కూడా బాధితులుగా మారి సమాజంలో చులకన అవుతున్నారు. అందుకే అలాంటి అవాంఛనీయ ఘటనలో జరగకుండా పోలీసు శాఖ వారు అందరినీ జాగరుకులను చేయాలని, ముఖ్యంగా బాలికలకు అవగాహన పెరిగి ఆలోచించి మంచి వైపు మళ్లాలని, సోషల్ మీడియా మోజుతో ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ మొదలైనటువంటి యాప్‌లలో గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి వారి చేతులలో మోసపోయి చివరికి బాధితులుగా సమాజం ముందు నిలబడుతున్నారని, అలా జరగకుండా జాగ్రత్త పడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, అందులో ఎంతో సమాచారం ఉంది, కానీ చదువు సంధ్యలు మాని, కొద్ది మంది నేటి యువత దానిని ఒక తప్పుడు సాధనంగా ఉపయోగిస్తున్నారని, అలా వాడే వారి చేతులకు చిక్కితే మన ఆస్తినే కాకుండా సర్వస్వాన్ని కాజేయాలని చూస్తారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.

## మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎంసిపిఐ(యూ) పార్టీ మండల కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మొక్కజొన్న కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలకు క్వింటాల్‌కు రూ.24 00 మద్దతు ధర ఎంఎస్‌పి ప్రకటించి, నేరుగా రైతుల నుండే కొనుగోలు చేయాలని కోరారు. గ్రామాల్లోనూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు రవాణా సౌకర్యం భారంగా మారుతోందని కేవలం మండల కేంద్రంలోనే కాకుండా ప్రతి గ్రామంలోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని, తక్షణమే మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. మొక్కజొన్న రైతులు బయట దళారులకు క్వింటాల్‌కు రూ.1800 చొప్పున అమ్మితే నష్టపోతున్నారని అన్నారు. మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రైతుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## సామిల్ కార్మికుల ఒప్పంద వేతనాలను వెంటనే చెల్లించాలి

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్న కేశవులు




ప్రజాపక్షం/ఖిలా వరంగల్: సామిల్ కార్మికులను కార్మికుల ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సిన కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు చెన్న కేశవులు అన్నారు. వరంగల్‌లో సామిల్ కార్మికులు నిర్వహిస్తున్న నాలుగవ రోజు సమ్మెను ప్రారంభించి కార్మికులను ఉద్దేశించి కందిక చెన్న కేశవులు మాట్లాడుతూ కార్మికులు తమ రక్తంతో చెమటను చిందించి యాజమాన్యానికి సేవ చేస్తుంటే కనీస సంకార్మికుల మౌళిక వసతులు కల్పించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్ట కొడుతూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని తక్షణమే కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సిన కార్మికుల వేతనాలు ప్రకారం ఒప్పందం కుదుర్చుకోవాల్సిన యాజమాన్యం కార్మికుల పైన సవతి తల్లి ప్రేమ చూపెడుతున్నారని తక్షణమే కార్మికులతో చర్చలు నిర్వహించి కార్మికులకు తగు న్యాయం చేయాలని పలు డిమాండ్లతో కూడిన అంశాలపైన చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి సామిల్ వర్కర్స్ యూనియన్ నిర్మాణ బాధ్యులు తాళ్లపల్లి జాన్ పాల్, ఎండి యాకూబ్, బండారి భిక్షపతి, నూనె బాబు, పిట్టల ఎ శ్రీనివాస్, ముప్పాల కుమార్, ఎండి ఇస్మాయిల్, మాణిక్యలరావు, వెంకన్న, బండి శ్రీను, బండి రవికుమార్, రంగ బాబు, తాళ్ళపల్లి కుమార్, బోనగిరి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా వాణిజ్య ఒప్పందాలతో దేశీయ రైతాంగానికి తీవ్ర నష్టం

ప్రజాపక్షం/ వరంగల్: భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందాలతో దేశీయ వ్యవసాయం దివాలా తీసి రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడతారని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఏఐపికేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి చుక్క మొగిలి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఆధ్వర్యంలో రైతు సంఘాల జిల్లా సమావేశం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అధ్యక్షతన అబ్బని కుంటలోని రైతు భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమెరికా ట్రంపు లకు లొంగిపోయి కార్పొరేట్ శక్తులకు, అమెరికాకు ఊడిగం చేస్తుందని, ఈ క్రమంలో దేశ సార్వభౌమత్వాన్ని లౌకిక విధానాలను తాకట్టు పెట్టి పాలన కొనసాగిస్తుందని, అందులో భాగంగానే అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని, దేశీయ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేస్తే 18 శాతం సుంకాలు విధిస్తున్న అమెరికాకు మేలు చేకూర్చే విధంగా అమెరికా ఉత్పత్తులు భారత్ కు వస్తే మాత్రం సున్నా పన్నును విధించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికే 11 శాతం పత్తిపై దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడంతో పత్తి ధర గణనీయంగా పడిపోయిందని, దీనికి తోడు నూతన విత్తన చట్టం విద్యుత్ చట్టం రైతాంగంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోందని ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.ఒ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్ని, రుణ విముక్తి చట్టాన్ని చేయాలని ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/రాయపర్తి: పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయం కీలక పరిణామం చోటు చేసుకుంది. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఉప సర్పంచ్ తోట సోమనర్సయ్య, వార్డు సభ్యులు ఈదునూరి కళ్యాణి, గిద్ద రజిత, చివనబోయిన పద్మ, కునుసోత్ జ్యోతిలతో పాటు సుమారు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని, గ్రామీణ స్థాయిలో అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం వలన పాలకుర్తి ప్రాంతంలో పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, కుందురు గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



ప్రజాపక్షం/సంగెం: సామాజిక తత్వవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంగెం ఎస్సై వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మండల కార్యదర్శి కోడూరు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ పేర్ల లలిత రమేష్, ఎస్సై వంశీకృష్ణ హాజరై.. పూలే చిత్రపటానికి **పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**

ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక చైతన్యం కోసం పూలే చేసిన సేవలు, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాన్ని గుర్తుచేశారు. పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటుపడాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, సంగమేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కోటేశ్వర్, స్థానిక నాయకులు, కృష్ణ పాల్గొన్నారు

## తిమ్మాపురంలో హనుమాన్ భక్తులకు ఘనంగా భిక్ష

ప్రజాపక్షం/సంగెం: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రజాజ్యోతి రిపోర్టర్ వేల్పుల అనిల్ యాదవ్ (కన్నేస్వామి) హనుమాన్ దీక్షాధారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భిక్ష (అన్నదానం) కార్యక్రమం భక్తుల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగెం ఎస్సై వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తూనే, సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని కొనియాడారు. జర్నలిస్టు అనిల్ యాదవ్ భక్తి భావంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించే ఎస్సై వంశీకృష్ణ, ఇక్కడ భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించి తనలోని సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. దీక్షాధారులు క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపాలని, హనుమంతుడి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హనుమాన్ స్వాములు, గ్రామ భక్తులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా చరణ్‌సింగ్

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మాలోతు చరణ్‌సింగ్‌ను నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి శనివారం ప్రకటించారు . మండలంలోని అర్వయ్యపల్లి గ్రామ పరిధిలోని బిలానాయక్‌తండకు చెందిన మాలోతు చరణ్‌సింగ్ గతంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేసిన అనుభవం ఉన్నది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ మాట్లాడుతూ మండల ప్రజలకు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి పని చేస్తానని చెప్పారు . నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు నేరవేస్తానని తెలిపారు . వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శిగా మాలోతు రమేష్‌ను నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి ప్రకటించారు . గతంలో జిల్లా కార్యదర్శిగా పని చేసిన రమేష్‌ను జిల్లా కార్యదర్శిగా పని చేసిన అనుభవంతో జిల్లా ప్రదాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని సూర్య తండాకు చెందిన కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ కూతురు వశీక..ఉదయ్ కుమార్‌ల వివాహం వర్ధన్నపేట లోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని మహాలక్ష్మి గార్డెన్‌లో జరుగగా వివాహ్ వేడుకలలో శనివారం పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, నంగునూరి అశోక్, పాల్వంచ కోటేశ్వర్, మురళి, మునావత్ సోమనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ జ్యోతి జ్యోతిరావు పూలే జయంతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** సామాజిక సమానత్వారికి అంకితభావంతో పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పలువురు ఆయన సేవలను స్మరి ంచుకున్నారు. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన పూలే, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతిక కృషి చేశారు. స్త్రీల విద్యకు ప్రాధాన్యతమిస్తూ తన భార్య సావిత్రిబాయి పూలతో కలిసి దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా విద్యా విప్లవానికి నాంది పలికారు. రైతులు, దళితులు, పేదల సంక్షే మం కోసం జీవితాంతం సేవలందించిన ఆయనను నిజమైన సామాజిక సంస్కర్తగా ప్రజలు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బక్కీ అశోక్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మాజీ ఎంపిపి గటుక అజయ్ కుమార్, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, స్థానిక సహజ కవి రాపాక శ్రీనివాస్, తెల్ల వెంకన్న, పలువురు నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం వారు వేరు వేరుగా మాట్లాడుతూ పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన దారిని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

# పూలే చిత్రపటానికి పూలమాల నివాళులు



**ప్రజాపక్షం/వరంగల్:** దేశంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య అందినప్పుడే జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మ ణ్ అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రం లోని శివనగర్ తమ్మెర భవన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, కుల,మత, లింగ అసమానతల పై పోరాడిన యోధుడన్నారు. అనేక పాఠశాలలను ప్రారంభించి అణగారిన వర్గాల విద్య కోసం పాటుపడిన మహనీయుడు పూలే అన్నారు. బానిసత్వం పై తిరుగుబాటు చేస్తూ అజ్ఞానం నుండి జ్ఞానం వైపు ప్రజలను నడిపిన పూలే చిరస్మరనీయుడన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని, అసమానతలు లేని సమాజం కోసం సమ సమాజం కోసం ఉద్యమించాలన్నారు. ముఖ్యంగా ఆడవారికి చదువుకునే హక్కు కావాలని పోరాటం చేసిన మహనీయుడని, అందులో భాగంగా వారి భార్య అయిన సావిత్రి బాయి వితంతు మహిళలకు, బాలికలకు చదువు చెప్పే విధంగా సంఘసంస్కరణలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాధల్ల శరత్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్క సుధీర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, వీరగోని శంకరయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాచర్ల రాజేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి అభిరామ్, ఏఐవైఎఫ్ నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** వర్ణవ్యవస్థలో అగ్రవర్ణాల అధిపత్య కులాలు బహుజన కులాల అణిచివేతకు వివక్షత అధిక వడ్డీల వ్యాపారులకు వ్యతిరేకంగా పోరాడిన ఘనత జ్యోతిరావుకు చెందుతుందని బిసిహక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు . శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్యాలయంలో జ్యోతిరావు పూలే 119 జయంతిని పురస్కరించుకోని పూలే చిత్ర పటానికి స్థానిక సర్పంచు నాగెల్లి జ్యోతిప్రకాష్‌తో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా చింత కింది కుమారస్వామి మాట్లాడుతూ మొట్ట మొదటి మహాత్మడు జ్యోతిరావుపూలేనని చెప్పారు . బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బిసిలు పోరాటం కొనసాగించాలని జనగణతో పాటు కులజనగణ చేసి సకలరంగాల్లో ఎవ్వరి వాటా వారికి దక్కెల దళిత బహుజనులు ఐక్యం కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కడియాల క్రాంతికుమార్ ,సామల రాజు ,మనుగొండ ప్రసాద్ ,తంగెల్ల వేణు ,బుస కుమారస్వామి ,కస్తూరి రవి ,లింగయ్య ,ఎన్నమల నర్సయ్య పాల్గొన్నారు.

# బీడి కార్మికులకు పెరిగిన ధరల కరపత్రం విడుదల

**ప్రజాపక్షం/రామాయంపేట:** బీడికార్మికులకు పెరిగిన ధరల కరపత్రాన్ని శనివారం పట్టణంలోని ఉత్తం బీడి కంపెనిలో బీడి వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగారెడ్డి, సహాయ కార్యదర్శి అయ్యవారు లక్ష్మ ణ్‌లు ధరల కరపత్రాన్ని కంపెనీ యాజమాన్యానికి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వెయ్యి బీడికి 5రూపాయల 50పైసలు, ప్యాకింగ్ చేసే వాళ్లకు లక్ష బీడిలకు 8 రూపాయల 60పైసలు పెరిగినట్లు తెలిపారు. పెరిగిన ధరలు ఈ నెల నుండి కార్మికులకు పంపిణీ చేయాలన్నారు. లేనిచో బీడి కంపెనీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాదర్, పార్వతి, బాలాపూర్ బీడికార్మికులు లావణ్య, మంజుల, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేటలో నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు చింతకాయల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, .. హిందూ సమ్మేళనం నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం లక్ష్యంగా ఈ హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 19 పాపన్నపేటలోని హై స్కూల్ మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా తిమ్మాయపల్లి శాంతానంద స్వామిజి, వనముల ఓంకార్ జీఆర్ఎస్ ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు వంటి



ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మేళన సమితి అధ్యక్షుడు చింతకాయల దుర్గేష్, ఉపాధ్యక్షులు మల్లమొల రాజు, జిన్నా గోపాల్, ముని కుమార్, కార్యదర్శులు తోట్ల శివరాములు, లొంద రాజు, పల్లె సంతోష్, కోశాధికారి సాలె దుర్గేష్, సభ్యులు నాయి కోటి నిఖిల్ కుమార్, గడ్డమీది విట్టల్, బోల దుర్గప్రసాద్, ఈగ దత్తు, మగ్గ శంకర్, పల్లె సాయిబాబా, రాజశేఖర్, కొత్త సాయిబాబా, బద్రి యాదగిరి, రావు గారి సాగర్, గోపికృష్ణ, మనోహర్, సుంకరి దుర్గాప్రసాద్, పుట్టల మల్లేశం, గొర్రె ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లుట్లలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో రెండవ విడుత ఉపాదిహామీ పనులను స్థానిక సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ ప్రారంభించారు. ప్రజలను ఉపాదిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొల్ల స్వామి, వార్డు సభ్యులు గొల్ల భిక్షపతి, పిల్లి మధు, నాయకులు పెద్దపులి ఆంజనేయులు, పెద్దపులి సతీష్, రవీందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/తొర్రూరు :** దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర రెండవ మహాసభలను ఈ నెల 17, 19న వరంగల్‌లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, డీహెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ఉపేందర్ పాల్ అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు కావస్తున్నా దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. దళితులపై దాడులు, హక్కుల రక్షణ, ఉపాధి అవకాశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ మండల నాయకులు గణపురం లక్ష్మ ణ్, యం.చంద్రయ్య, డి.సైదులు, ఇ.నవీన్, టి.సురేందర్, కె.యాకన్న, యం.మహేందర్, వై.కృష్ణ, ఇ.రామనర్సయ్య, డి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## స్నేహబంధానికీ నిలువెత్తు నిదర్శనం



మిత్రుడి కుటుంబానికీ రూ,76 వేల ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గూడూరు:** చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన స్నేహతుడి అకాల మరణం మిత్రబృందాన్ని తీవ్రంగా కలచివేసింది. ఆ బాధను పంచుకుటూనే అతని కుటుంబానికీ అండగా నిలవాలని సంకల్పంచిన మిత్రులు తమ మనుసులోని మానవత్వాన్ని చాటుకున్నారు. గూడూరు మండలం గోవిందపురం గ్రామానికి చెందిన మల్లికార్జున్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు అతని కుటుంబంలో భార్య చిన్నారి కుమార్తెతో పాటు మృద్ధ తల్లితండ్రులు ఉన్నారు. ఈ విషాదాన్ని తెలుసుకున్న గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2001 2002 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన మిత్రులు ఒక్కటయ్యారు.స్నేహితుడితో గడిపిన మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ అతని కుటుంబానికి సహాయం అందించాలని నిర్ణయించారు.అందులో భాగంగా శనివారం 76000 రూపాయాలు మొత్తన్ని చెక్కు రూపంలో అందజేశారు.కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి భవిష్యత్తులో కూడా తమ సహకారం కొనసాగుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గుర్రపు యాకాంబ్రం, పెసరి శివ, మేరెడ్డి సురేందర్, కోలా శ్రీనువాస్, నవీన్ గడిలా రాజు కరుణాకర్ పాల్గొన్నారు.

## ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/తొర్రూరు :** రోజు రోజుకు ఎండలు తీవ్రతరం అవుతుండటంతో తండా ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అమర్‌సింగ్ తండా గ్రామ సర్పంచ్ జాటోతు గంగా నరేశ్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగా నరేశ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని అమర్‌సింగ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ప్రజల దాహర్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో ముదురుతున్న ఎండలతో ప్రజల దాహర్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ప్రజలకు అండగా ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున తండా ప్రజలు అత్యవసర సమయంలో మాత్రమే బయటకు వెళ్లాలని అన్నారు. ఎండల తీవ్రత కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు.

## పాచి బండ్లతో ముగిసిన బేతాళ స్వామి జాతర ఉత్సవాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో గల బేతాళ స్వామి జాతర ఉత్సవాలు వారం రోజులపాటు వైభవంగా జరిగాయి. శనివారం చివరి రోజు బేతాళ స్వామి పాచిబండ్ల ప్రదర్శన వైభవంగా నిర్వహించారు. జాతర భక్తులతో కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చే వర్షాకాలంలో వర్షాలు సకాలంలో పడి పాడిపంటలు సమృద్ధిగా పండి రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వచ్చే సంవత్సరం జాతర కు వచ్చి మొక్కులు తీర్చుకుంటాం స్వామి అని భక్తులు కోరుకున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా రేగోడ్ మండల పరిధిలోని ఎస్సై పోచయ్య కథన ప్రకారం సిందోల్ గ్రామ శివారులో చెట్టు కింద కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు నమ్మదల సమాచారం మేరకు స్థావరాల పై పోలీసులు దాడి చేసినట్లు ఎస్సై పోచయ్య తిలిపారు మొత్తం తొమ్మిది మంది ఉండగా వారిలో ముగురు పరారైనట్లు తెలిపారు ఆరుగురున్ని అరెస్ట్ చేసి వారి నుంచి 7800, నగదు 6 సెల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనం సాధ్యనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోచయ్య తిలిపారు ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే 8712657926 మాకు సమాచారం అందించాలని వారి పేరు గోప్యంగా ఉంచుతామని ఎస్సై పోచయ్య తిలిపారు

## ఇంటింటికీ తిరుగుతూ హెల్మెట్‌పై అవగాహన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఇంటింటికి తిరుగుతూ నిజాంపేట పోలీసులు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. నిజాంపేట మండలం నంద గోకుల్ గ్రామంలో ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ వాహనదారులకు ప్రజలకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ గ్రామాన్ని ప్రత్యేక గ్రామంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎస్సై వెంట సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. శనివారం 'ప్రజాపాలనప్రగతి ప్రణాలిక' లో భాగంగా హెల్త్ వీక్ నిర్వహించారు. 'డగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంథనింగ్ డే' సందర్భంగా జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహిచారు. రాందాస్ చౌరస్తా నుండి టీ ఎన్ జీఓ భవన్ వరకు జరిగిన ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ శ్రీరామ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. మెడికల్ షాపుల్లో మందులు తప్పనిసరిగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తోనే ఇవ్వాలని, పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ సరదా కోసం డ్రగ్స్ వినియోగం ప్రమాదకరమని ఇది ఆరోగ్యాన్ని దెబ్బతీసి జీవితాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తుందని తెలిపారు. ఈగల్ ఫోర్స్ ఏసీపీ శివ నాయుడు మాట్లాడుతూ మాదకద్రవ్యాల విక్రయాలపై చట్టంలో కఠిన శిక్షలు ఉన్నాయని హెచ్చరించారు. అక్రమంగా మత్తు పదార్థాలు విక్రయించిన మెడికల్ షాపులను మూసివేసి, 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, ఆర్‌డీఓ రమాదేవి, డీఎస్పీ ప్రసన్న కుమార్, డాక్టర్ శివ దాయల్ , ఆరోగ్యశాఖ అధికారులు, కెమిస్టులు, మెడికల్ షాప్ యజమానులు, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా పంజా

**2వేల మంది పోలీసు బందోబస్తు కూల్చివేతలు**

**హైకోర్టు న్యాయవాది ముఖీమ్ ఫామ్ హౌస్ నేల మట్టం**



**ప్రజాపక్షం/అమీన్‌పూర్ :** సంగారెడ్డి జిల్లాలోని అమీన్పూర్ మండలం ఐలాపూర్ గ్రామం లో హైడ్రా అధికారులు భారీ స్థాయిలో అక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ ,మున్సిఫల్ అదికారులతో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించారు. మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికి కొంత బాగంలో నివాసాలు ఏర్పాటవగా వాటి జోలికి వెళ్లకుండా మిగిన ఉన్న సుమారు 860 ఎకరాల భూమిని రక్షించడంపై అధికారులు దృష్టి సారించారు. ఈ భూమి విలువ రూ. 15వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా కోర్టు స్టే ఆర్డర్‌లు యథాతథ స్థితి ఆదేశాలు, 1998 నుంచే ఉన్నప్పటికి కొన్ని చోట్ల ఆక్రమ నిర్మాణాలు కొనసాగినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ముఖీమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా అదికారులు కూల్చి వేశారు. అలాగే అనుమతులు లేకుండా ముఖీమ్ సోదరుడు అజీమ్ నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా తొలగించారు. ఈ భవనంలో ఎవరూ నివాసం ఉండకపోయిన కొంత మందిని అద్దెలకు ఉంచి నివాసాలు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేసినట్లు అదికారులు పేర్కొన్నారు. భవనంలో ఉన్న వారిని ఖాళీ చేయించి అనంతరం కూల్చివేత చేపట్టారు. ఐలాపుం తండా గ్రామంలోని పేదల ఇళ్లకు ఏలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసకుంటున్నామని అదికారులు తెలిపారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను స్వాదీనం చేసుకుని భవిష్యత్తులో అక్రమణలు జరగకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**స్థానిక ప్రజల నుంచి హర్షం**

హైడ్రా చేపట్టిన ఈ చర్యలకు స్థానిక గ్రామాల నుంచి అనూహ్య మద్దతు లభించింది. కబ్జాకు గురవుతున్న తమ గ్రామ భూములను కాపాడాలని చాలా కాలంగా కోరుతున్న ప్రజలు హైడ్రా రాకతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు రక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గ్రామస్థులు క్షీరాభిషేకం చేశారు. గ్రామంలో యువకులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

**హైడ్రా హడావిడి రెండు గంటల్లో ఇళ్లు ఖాళీ చేయండి ఐలాపూర్ లో నివాసితుల కన్నీళ్లు**

అమీన్ పూర్ పరిదిలోని ఐలాపూర్ హైడ్రా చేట్టిన కూల్చివేతల చర్యలు ఉద్రిక్తతలకు ,నివాసితుల కన్నీళ్ల కుదారితీశాయి. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్నా హైడ్రా నిబందనలకు విరుద్ధంగా నిర్మించిన ఒక అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయించి ప్రక్రియను శనివారం చేట్టింది. ఈ క్రమంలో కేవలం రెండు గంటల సమయం మాత్రమే కేటాయిచండంతో అక్కద నివసిస్తున్న అద్దె దారులు, తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. అధికారుల ఆదేశాలతో తమ సామాన్లు సర్దుకోవడానికి నివాసితులు హుటా హుటినా ప్రయత్నిచినప్పటికి అత్యల్ప సమయం ఉండటంతో వారు సతమతమవుతున్నారు. కూల్చి వేతకు ముందే అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేసి ట్రాన్స్‌పార్మర్‌ను తొలగించడంతో ఆపార్ట్‌మెంట్‌లోని లిఫ్టులు నిలిచిపోయాయి. దీనివల్ల 5 వ అంతస్తులో నివసిస్తున్న వారు సోఫాలు, బెడ్ కాట్లు వాషింగ్ మిషన్లు వంటిబరువైన వస్తువులను మెట్ల ద్వారా మోసుకురావాల్సి వస్తోంది. ఫ్రీడ్జ్ ,ఏసి, టీవి వంటి విలువైన ఎలాక్ట్రానిక్ వస్తువులు ఈ తరలింపులో పాడైపోతున్నాయని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆకస్మాతుగా ఖాళీ చేయాల్సి రావడంతో ప్యాకర్స్ అండ్ మూవర్స్ కూడా దొరకడం లేదని ఒక వేళ దొరకని విపరీతమైన డిమాండ్ కారణంగా భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని నివాసితులు వాపోతున్నారు. ముందస్తు సమాచారం ఏమీ లేకుండానే నేరుగా వచ్చి ఖాళీ చేయాలని చెప్పడం వల్ల తాము ఆర్థికంగా మానసికంగా తీవ్రంగానష్టపోతున్నామని ఆద్దెదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కఠిన చర్యల వల్ల అక్రమంగా నిర్మించిన బిల్డర్ల కంటే నమ్ముకుని నివసిస్తున్న సామాన్యులే బలి అవుతున్నారని వారు కన్నీరు మున్నీరవుతున్నారు. అక్రమ నిర్మాణాలకూల్చివేత ఆహ్వానించదగ్గదే అయినా నివాసితులకు కనీస సమయం ఇవ్వకపోడంపై అందోళను చెందుతున్నారు.

**కమీషనర్ రంగనాథ్ వివరణ..... 20 ఏళ్లుగా ముఖీమ్ భూదందా**

ఐలాపూర్ లో హైడ్రా కూల్చివేతలపై హైడ్రా కమీషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. ఐలాపూర్ లోభూములపై 1998 లో హైకోర్టు స్టేటస్ కో ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి ముఖీమ్ ఫాంహౌస్ నిర్మించుకున్నాడని రంగనాథ్ వెల్లడించారు. ఫాంహౌస్ కేంద్రంగా ముఖీమ్ ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డాడని రంగనాథ్ సూచించారు. 2006లో నిర్మించిన ఫాం హౌస్ ఇప్పుడు 40 ఎకరాలకు విస్తరించాడని వివరించారు. 20 ఏళ్లుగా ముఖీమ్ తన అనుచరులతో కలిసి భూదందా చేస్తున్నాడని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను ప్లాటుగా విక్రయించి కోట్లు సొమ్ము చేసుకున్నారని తెలిపారు. ముఖీమ్ 100 గజాలకు రూ. 10 లక్షల చొప్పున పేదలకు విక్రయించినట్లు రంగానాథ్ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ ముఖీమ్ భూ అక్రమణలకుపాల్పడ్డాడని తెలిపారు. ఐలాపూర్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైకోర్టు ఏలాంటి స్టే ఇవ్వలేదని చేప్పారు. సామాజిక మాద్యమాల్లో హైడ్రా కూల్చివేతలపై తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## నూతన సింగల్ ఫేజ్ మోటార్ ఏర్పాటు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** ఇసుకపాయ తాండ గ్రామపంచాయతీలోని రఘువని తాండలో సర్పంచ్ కవిత ఆధ్వర్యంలో వార్డు మెంబర్ దేవేందర్ ఇంటిదగ్గర శనివారం నూతన సింగిల్ ఫేజ్ మోటార్ బిగించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇదివరకు ఇసుకపాయ తండాలో రెండు బోరు బావులకు రెండు నూతన మోటార్లు బిగించామని తెలిపారు. ఎండ తీవ్రతలు దృష్టిలో పెట్టుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా నీటి సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. సర్పంచ్ వెంట రవీందర్, సుభాష్ ఉన్నారు.

## గూడూరు గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్న వెంకటేశ్వర్లు తండా హరీష్



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు పట్టణంలో గౌడ యువత సమైక్యంగా ముందుకు సాగేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు.గూడూరు మండల కేంద్రంలో సమావేశమైన యువకులు నూతన గౌడ యూత్ అసోసియేషన్ కమిటి ఏర్పాటు చేశారు.ఈసందర్బంగా సంఘటితంగా పనిచేసి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పించారు. నూతన కమిటిలో గౌరవ అధ్యక్షులుగా కన్న వెంకటేశ్వర్లు అధ్యక్షుడుగా తండా హరీష్ ప్రధాన అధ్యక్షుడుగా కప్పల అనిల్ కిషోర్ గౌడ భాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాక్షుడిగా పానుగంటి రామకృష్ణ ప్రధాన కార్యదర్శిలుగా పానుగంటి అజయ్ ఎంపికయ్యారు. కార్యదర్శిలు బత్తిని శంకర్ గౌడ్ సమ్మెట చాణిక్య కోల రంజీత్ నియమితులయ్యారు. కోశాధికారిగా పూజారి సంధీప్ బాధ్యతలు కార్యవర్గ సభ్యులుగా రాజు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని వెలికట్ట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని వెలికట్ట గ్రామంలోని మూడవ అంగన్‌వాడీ సెంటర్‌లో భూషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేళశారు.

## చిరుత దాడిలో చనిపోయిన లెగెదుడకు పరిహారం అందిస్తాం



**ప్రజాపక్షం/రేగోడు:** చిరుత దాడిలో లేగ దూడ చనిపోతే అందుకు నష్టపరిహారం అందిస్తామని పెద్ద శంకరం పేట ఎఫ్ ఆర్ఓ వికాస్ అన్నారు శనివారం రేగోడ్ మండలంలోని తిమ్మాపూర్ శివారులో చిరుత దాడి చేశాన ప్రాతాన్ని పరిశీలించారు చరుత దాడిలో చనిపోయిన లేగ దూడ అవయ వాలను పరిశీలించారు చనిపోయిన దుడకు వెటర్నరీ వైద్యాధికారి నుంచి రిపోర్టు తీసుకోవాలని రైతు జంగా సంగమేశ్వరకు అన్నారు వీరి వెంట రేగోడ్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో డా. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉపాధ్యక్షులు మల్యాల బాల నరసయ్య, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు రాజశేఖర్, రాజు, మాజీ సర్పంచ్ రమేష్, వివిధ పార్టీల నాయకులు వెంకటేష్, బాలకిషన్ గౌడ్, నవీన్, అఖిల్, యాదగిరి, సిద్దులు, తేలుకంటి శ్రీనివాస్, గంరగబోయిన సమ్మయ్య, సురేందర్, మహేందర్, షంషీర్, రాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎలక్షన్ కమిషన్ ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు విషయంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పార్టీ పరంగా నియమించిన బీఎల్ఏలు యాక్టివ్‌గా ఉంటూ అధికారుల నుండి ఎలాంటి తప్పులు చేయకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏల నియామక మండల అబ్జర్వర్, మాజీ జిల్లా స్టాండింగ్ కమిటి చైర్మన్ మారపాక రవి అన్నారు. బీఎల్ఏ నియామకం కొరకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏల నియామక మండల అబ్జర్వర్, మాజీ జిల్లా స్టాండింగ్ కమిటి చైర్మన్ మారపాక రవికి బీఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జి పసునూరి మహేందర్ రెడ్డి, మండల కార్యదర్శి పెంతల రాజ్‌కుమార్ బూత్‌ల వారీగా పేర్లు అందించి పేర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జఫర్‌గడ్ ఉప సర్పంచ్ కుమార్, మాజీ మార్కెట్ డైరక్టర్ యాకయ్య, నాయకులు కరుణాకర్, నరేష్, రమేష్, శ్రీను, రజనీకాంత్, కవితరెడ్డి, రాధిక, శ్రీధర్, రాజు, వార్డు మెంబర్ రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** సమాజంలో సమానత్వం అక్షరాస్యత చైతన్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం పూలే 199వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం పూలే ఎంతో కృషి చేశారన్నారు. ఆయన సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షన్న, జీపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకులు



**ప్రజాపక్షం /జనగామ :**సామాజిక వైతాళికుడు, ఆదర్శప్రాయుడు, కుల నిర్మూలన, స్త్రీ విద్యకు అహోర్నిషలు కృషి చేసిన మేధావి జ్యోతిరావు పూలే జయంతి వేడుకులు శనివారం జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వయించారు. జిల్లా కలెక్టరేట్‌లో బిసి సంక్షేమ సంఘం ఆధర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరగగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఉత్సవాల కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. డాక్టర్ సుగుణాకర్‌రాజు, మాచర్ల బిక్షపతి, డాక్టర్ కృష్ణ, రంజిత్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటి అధ్యక్షులు గద్దల కిషోర్, నాయకులు మేడ శ్రీనివాస్, పార్నంది వెంకటస్వామి, బొట్ల శేఖర్, కౌన్సిలర్ సువార్త, రాంచందర్, వాంకు డోతు అనిత, ఉపేందర్, కుమారస్వామి, ఇరుగు సిద్దులు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

**యుటిఎఫ్ ఆధ్వర్యంలో**

టిఎస్‌యూటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వయించారు. భారత సామాజిక ప్రజాస్వామ్య మూల పురుషుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో అనేక మూఢచారాల మీద ఫోరాటం చేసిన వ్యక్తి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బాల్య వివాహాలు, సతీ సహగమనం, లాంటి దురాచారాల మీద పోరాటం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, వెంకటేష్, జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి, గడిపె శ్రీనివాస్, కనకయ్య, శ్రీనివాస్, మద్రెడ్డి, రవీందర్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం కార్యాలయంలో**

సిపిఎం కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సుంచు విజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూక్యా చందునాయక్, పొత్కనూరి ఉపేందర్, ఆజ్మీర సురేష్‌నాయక్, పి కనకాచారి, కచ్చ గళ్ల వెంకటేష్, గండి అంజయ్య, మచ్చ వెంకన్న పాల్గొన్నారు.

## అంగన్వాడి వ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** అంగన్వాడిల వ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యలో కీలకపాత్ర పోషిస్తుందని అంగన్వాడి టీచర్లు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ప్రధాన వంతెనలని వారికి సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించగలరని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడి టీచర్లు నాయకులు పాల్గొన్నారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే వెనుకబడిన వర్గాల అభ్యున్నతికోసం పని చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతి రావు పలే చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్యోతి రావు పూలే ఆలోచనలు నేటికి గుర్తున్నాయని, ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

## ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం /జనగామ :**తెలంగాణలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ అనురాధ జాదవ్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వయించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ జాదవ్ మాట్లాడుతూ జనగామలోని యుపిహెచ్‌సిఇలో మహిళలకు గర్భిణి స్త్రీలకు ప్రత్యేక చికిత్స పరీక్షలు నిర్వయిస్తున్నామన్నారు. చిన్న పిల్లలకు అన్ని రకాల వ్యాక్సిన్స్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్యానే వినియోగించుకోవాలని, అయుష్మాన్ భారత్ అకౌంట్ కార్డులను రిజిస్టేషన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో ప్రజలకు వైద్య సేవలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి, డాక్టర్ కసాబ్ అనిల్, కాంగ్రెస్ నాయకులు మచ్చ ప్రవీన్, సిపిఎం నాయకలు బూడిద గోపి, బూడిద రవీందర్, గుండు శశిరేఖ, దాసరి సరిత, చారగుడ్ల కవిత, ధానమ్మ, గుంటుపల్లి బాలరాజు, బైరగోని సుజాతతో పాటు ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహిత శ్రీకాంత్‌ని అభినందించిన ఝాన్సిరెడ్డి



**ప్రజాపక్షం/కొడకండ్ల :** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ తొలి ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్, డా. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సోషల్ వేల్ఫేర్ డిడి, ఉత్సవాలు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో దళిత సేవలో విశేష కృషి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు సోమారపు శ్రీకాంత్‌కు దళిత రత్న అవార్డు లభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆమె చేతుల మీదుగా దళిత రత్న అవార్డును స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి శ్రీకాంత్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో శ్రీకాంత్ ఇదే విధంగా ముందుకు సాగుతూ దళితుల హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఝాన్సిరెడ్డి ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చెరువు కట్టపై కంప చెట్లు పిచ్చి మొక్కల తొలగింపునకు ఏర్పాటు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రం లోని పాత చెరువు కట్టపై కంప చెట్లు పిచ్చి మొక్కలు ఉండడంతో, కట్టపై వెళ్లే చుట్టుపక్కల రైతులకు రాకపోకలు ఇబ్బంది కలగడంతో, స్థానిక సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు, స్పందించి, కంపచెట్ల, పిచ్చి మొక్కల తొలగించుటకు, ఏర్పాటు, చెరువులోని నీటి సామర్థ్యాన్ని పెంచుటకై, ఇరిగేషన్ ఏఈ ఈ కిషోర్ తో చెరువును పరిశీలించి, చెరువు తూము, మత్తడి మరమ్మత్తులను, నిర్మించుటకు, కొలతలు నిర్వహించి, పనులను చేపడతామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ బోయిని సురేష్, గ్రామపంచాయతీ అటెండర్ ఎండి గౌస్, బద్రె రామ నర్సయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూనూరు పాఠశాలలో ఘనంగా ముందస్తు బడిబాట

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రభుత్వ పిలుపుమేరకు కూనూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పర్వాజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను తమ సహకారాన్ని అందించాలని, ప్రతి ఉపాధ్యాయుడు కనీసం పది మంది విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం వరకు కొనసాగించాలని నిర్ణయించడం జరిగింది.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతులు వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఐలమ్మ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ అన్నారు. శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని అయ్యంగారిపల్లి, తీగారం, లక్ష్మినారాయణపురం, మైలారం, ముత్తారం, మంచుప్పుల గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుధాకర్, కుమారస్వామి, శ్రీనివాస్, ప్రదీప్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎంపీడీవో రవీందర్, ఏపీఎం వెంకటేశ్వర్లు, నాయకులు మల్లారెడ్డి, ఏఈవోలు వెంకటేష్, మహేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు పూలే

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ అన్నారు. శనివారం మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుమార్ పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో నెలకొన్న సామాజిక అసమానతలను తొలగించి, జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకుడు బానోతు బిక్షపతి నాయక్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనాల రవి, గిరిజన మండల నాయకుడు కెతావత్ హార్యా నాయక్, ఆరూరి శ్రీనివాస్, భూక్య శ్రీను నాయక్, బద్రు నాయక్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.